13-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - మీ నోటి ద్వారా సదా జ్ఞాన రత్నాలే వెలువడాలి. మీ ముఖము సదా హర్షితంగా ఉండాలి "

ప్రశ్న :- బ్రాహ్మణ జీవితంలో జ్ఞాన ధారణ చేసిన పిల్లల గుర్తులు ఏవి ?

జవాబు :- 1. వారి నడవడికలు దేవతల వలె ఉంటాయి. వారిలో దైవీగుణాల ధారణ ఉంటుంది. 2. వారికి జ్ఞాన విచార సాగర మథనము చేసే అభ్యాసముంటుంది. వారు ఎప్పుడూ ఆసురీ విషయాలను అనగా పనికిరాని విషయాలను మథనము చేయరు. 3. వారి జీవితములో తిట్టడం, గ్లాని చేయడము ఆగిపోతుంది. 4. వారి ముఖము సదా హర్షితంగా ఉంటుంది.

ఓంశాంతి. బాబా కూర్చొని జ్ఞానము, భక్తిని గురించి అర్థం చేయిస్తున్నారు. భక్తి ద్వారా సద్గతి కలగదని, సత్యయుగంలో భక్తి ఉండదని పిల్లలు తెలుసుకున్నారు. జ్ఞానము కూడా సత్యయుగంలో లభించదు. కృష్ణుడు భక్తి చేయడు, జ్ఞాన మురళి మ్రోగించరు. మురళి అంటేనే జ్ఞానాన్ని ఇవ్వడము. మురళిలో జాదూ(ఇంద్రజాలము) ఉందని గాయనం కూడా ఉంది కదా! కనుక తప్పకుండా ఏదో జాదూ ఉంటుంది కదా! కేవలం మురళిని సాధారణ ఫకీరులు కూడా మ్రోగిస్తూ ఉంటారు. ఈ మురళిలో జ్ఞాన జాదూ ఉంది. అజ్ఞానాన్ని 'జాదూ'(ఇంద్రజాలము) అని అనరు. మురళిని 'జాదూ' అని అంటారు. జ్ఞానము ద్వారా మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. సత్యయుగంలో ఈ జ్ఞానము ద్వారా లభించిన ఆస్తి ఉంటుంది. అక్కడ భక్తి ఉండదు. ద్వాపర యుగంలో దేవతలు మనుష్యులుగా అయినప్పటి నుండి భక్తి ప్రారంభమవుతుంది. మనుష్యులను వికారులని, దేవతలను నిర్వికారులని అంటారు. దేవతల సృష్టిని పవిత్ర ప్రపంచమని అంటారు.ఇప్పుడు మీరు దేవతలుగా అవుతున్నారు. జ్ఞానమని దేనినంటారు?ఒకటేమో -స్వంతపరిచయము, బాబా పరిచయము, రెండవది - సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానాన్ని జ్ఞానమని అంటారు. జ్ఞానము ద్వారా సద్గతి కలుగుతుంది. మళ్లీ భక్తి ప్రారంభమైనప్పుడు ' దిగేకళ ' అని అంటారు. ఎందుకంటే భక్తిని రాత్రి అని, జ్ఞానాన్ని పగలు అని అంటారు. ఇది ఎవరి బుద్ధిలోనైనా కూర్చోగలదు. కాని దైవీగుణాలను ధారణ చేయరు. దైవీగుణాలుంటే జ్ఞాన ధారణ ఉందని తెలుస్తుంది. జ్ఞాన ధారణ ఉన్న వారి నడవడికలు దేవతల వలె ఉంటాయి. తక్కువ ధారణ ఉన్న వారిలో కల్తీ ఉంటుంది. ధారణ లేనట్లయితే వారు పిల్లలే కారు. మనుష్యులు తండ్రిని ఎంతో గ్లాని చేస్తారు! బ్రాహ్మణ కులములోకి వచ్చినప్పుడు తిట్టడం, గ్లాని చేయడం ఆగిపోతుంది. మీకు జ్ఞానము లభిస్తుంది. దాని గురించి మీరు విచార సాగర మథనము చేయడం వలన అమృతము లభిస్తుంది. విచార సాగర

మథనమే చేయకుంటే ఇక ఏ మథనము జరుగుతుంది? ఆసురీ ఆలోచనలు. దాని నుండి మురికి, చెత్తే వస్తుంది. ఇప్పుడు మీరు ఈశ్వరీయ విద్యార్థులు. మనుష్యుల నుండి దేవతలుగా అయ్యే చదువు చదువుతున్నామని మీకు తెలుసు. దేవతలు ఈ చదువును చదివించరు. దేవతలను ఎప్పుడూ జ్ఞాన సాగరులని అనరు. జ్ఞానసాగరులని ఒక్కరినే అంటారు. దైవీగుణాలు కూడా జ్ఞానము ద్వారానే ధారణ అవుతాయి. ఈ జ్ఞానము మీకు ఇప్పుడు మాత్రమే లభిస్తుంది. ఈ జ్ఞానము సత్యయుగంలో ఉండదు. ఈ దేవతలలో దైవీగుణాలున్నాయి. సర్వగుణ సంపన్నులు........ అనిమీరు వారిని మహిమ కూడా చేస్తారు. కనుక ఇప్పుడు మీరు అలా తయారవ్వాలి. 'మాలో అన్ని దైవీగుణాలున్నాయా? లేక ఏవైనా ఆసురీ గుణాలున్నాయా' అని స్వయాన్ని ప్రశ్నించుకోవాలి. ఒకవేళ ఆసురీఅవగుణాలుంటే వాటిని తొలగించుకోవాలి. అప్పుడే దేవతలని అంటారు.లేకుంటే తక్కువపదవిపొందుతారు.

ఇప్పుడు పిల్లలైన మీరు దైవీగుణాలు ధారణ చేస్తారు. చాలా మంచి-మంచి విషయాలు వినిపిస్తారు. దీనిని పురుషోత్తమ సంగమ యుగమని అంటారు. ఈ సమయంలో మీరు పురుషోత్తములుగా అవుతున్నారు కనుక వాతావరణం కూడా చాలా బాగుండాలి. నోటి నుండి ఛీ-ఛీ మాటలు ఏవీ వెలువడరాదు. లేకుంటే క్రింది తరగతి వారని అనబడ్తారు.



నడవడికల ద్వారా, వాతావరణం ద్వారా తక్షణం తెలిసిపోతుంది. మీ ముఖము సదా హర్షితంగా ఉండాలి. లేనట్లయితే వారిలో జ్ఞానము లేదని అంటారు. నోటి ద్వారా సదా జ్ఞాన రత్నాలే వెలువడాలి. ఈ లక్ష్మీ నారాయణులు ఎంత హర్షితముఖులుగా ఉన్నారో చూడండి. వారి ఆత్మలు జ్ఞాన రత్నాలను ధారణ చేశారు. నోటి ద్వారా సదా జ్ఞాన రత్నాలే వెలువడ్తాయి. జ్ఞాన రత్నాలనే వింటూ, వినిపిస్తూ ఉంటే ఎంత సంతోషంగా ఉంటుంది. ఏ జ్ఞాన రత్నాలను మీరు తెలుసుకుంటున్నారో అవన్నీ తర్వాత వజ్ర వైఢూర్యాలుగా అవుతాయి. నవరత్నాల మాల వజ్రవైఢూర్యాలది కాదు. ఇది జ్ఞానరత్నాల మాల. మనుష్యులు వాటిని నిజమైన రత్నాలని భావించి ఉంగరాలు మొదలైనవి ధరిస్తారు. ఈ జ్ఞానరత్నాల మాల

పురుషోత్తమ సంగమ యుగంలో మాత్రమే తయారౌతుంది. ఈ జ్ఞానరత్నాలే మిమ్ములను భవిష్యత్తులో 21 జన్మలకు సంపన్నంగా(మాలామాల్‌గా) తయారు చేస్తాయి. వీటిని ఎవ్వరూ దోచుకోలేరు. ఇక్కడ మీరు ఈ వజ్రవైఢూర్యాలను ధరించినట్లయితే వెంటనే ఎవరైనా దోచుకుంటారు. కనుక స్వయాన్ని చాలా చాలా వివేకవంతులుగా చేసుకోవాలి. ఆసురీ గుణాలను తొలగించుకోవాలి. ఆసురీ అవగుణాలతో ముఖము కూడా అలా అయి పోతుంది. క్రోధంలో ముఖము ఎర్రని రాగి వలె అవుతుంది. కామ వికారము వారైతే నల్లగా అయిపోతారు. కనుక పిల్లలు ప్రతి విషయంలో విచార సాగర మథనముచేయాలి. ఈ చదువు చాలా ధనాన్ని పొందుకునే చదువు. ఆ విద్య రత్నములేమీ కాదు. అయితే జ్ఞానాన్ని చదివి పెద్ద హెూదా పొందుతారు. కనుక చదువు ఉపయోగపడ్తుంది, ధనము కాదు. చదువే ధనము. అది హద్దులోని ధనము. ఇది అనంతమైన ధనము. రెండూ చదువులే. తండ్రి మనలను చదివించి విశ్వాధికారులుగా చేస్తున్నారని మీకు తెలుసు. అది ఒక్క జన్మకు మాత్రమే అల్పకాల క్షణ భంగుర చదువు. మళ్లీ మరొక జన్మలో కొత్తగా చదువుకోవలసి వస్తుంది. అక్కడ ధనము కొరకు చదువు అవసరముండదు. అక్కడ ఇప్పటి పురుషార్థము వలన అపారమైన ధనము లభిస్తుంది. ధనము అవినాశిగా అవుతుంది. దేవతల వద్ద చాలా ధనము ఉండేది. తర్వాత మళ్లీ భక్తిమార్గము అనగా రావణరాజ్యములోకి వచ్చినప్పుడు కూడా చాలా ధనముండేది. ఎన్నో మందిరాలు నిర్మించ బడ్డాయి. తర్వాత ముసల్మానులు మొదలైనవారు వచ్చి ధనాన్ని దోచుకున్నారు. ఎంత ధనవంతులుగా ఉండేవారు! ఇప్పటి చదువు ద్వారా అంత ధనవంతులుగా ఎవ్వరూ అవ్వలేరు. మనము ఇంత గొప్ప చదువు చదువుతున్నామని ఈ చదువు ద్వారా దేవతల వలె తయారవుతున్నామని ఇప్పుడు మీకు తెలుసు. కనుక చదువు ద్వారా మనుష్యులు ఎలా అవుతున్నారో చూడండి. పేదవారి నుండి ధనవంతులుగా అవుతున్నారు.ఇప్పుడు భారతదేశము కూడా చాలా నిరుపేదగా ఉంది. ధనవంతులకు తీరికే ఉండదు. నేను 'ఫలానా' అనే అహంకారముంటుంది. ఇందులో అహంకారము మొదలైనవి సమాప్తమై పోవాలి. నేను ఆత్మ. ఆత్మ వద్ద ధనము, సంపద, వజ్రవైఢూర్యాలు ఏవీ ఉండవు. "దేహ సహితం సర్వ సంబధాలు వదలండి" అని తండ్రి కూడా చెప్తున్నారు. ఆత్మ శరీరము వదిల్తే షావుకారుతనము మొదలైనవన్నీ సమాప్తమైపోతాయి. మళ్లీ కొత్తగా చదువుకొని కొత్తగా ధనాన్ని సంపాదించాలి లేక దాన-పుణ్యాలు చేసి ఉంటే ధనంవంతుల ఇంటిలో జన్మ తీసుకుంటారు. 'వెనుకటి కర్మల ఫలము' అని చెప్తారు కదా! జ్ఞాన దానము చేసి ఉంటే లేక కాలేజి - ధర్మశాలలు మొదలైనవి నిర్మించి ఉంటే దాని ఫలము అల్పకాలానికి లభిస్తుంది. ఈ దాన-పుణ్యాలు కూడా ఇక్కడే చేస్తారు. సత్యయుగములో చేయరు. సత్యయుగంలో మంచి కర్మలే ఉంటాయి. ఎందుకంటే ఇప్పటి ఆస్తి లభించి ఉంటుంది.

అక్కడ ఎవరి ద్వారా కూడా వికర్మలు జరగవు. ఎందుకంటే రావణుడే ఉండడు. పేదవారి కర్మలు కూడా వికర్మలుగా ఉండవు. ఇక్కడ ధనవంతుల కర్మలు కూడా వికర్మలుగా అవుతాయి. అందువల్లనే ఈ అనారోగ్యము మొదలైన దు:ఖములుంటాయి. అక్కడ వికారాలకు వశమే అవ్వరు. కనుక వికర్మలు ఎలా జరుగుతాయి. ఆధారమంతా కర్మల పై ఉంది. ఇది మాయా రావణ రాజ్యము. మాయ ద్వారా మనుష్యులు వికారులుగాఅవుతారు.



తండ్రి వచ్చి నిర్వికారులుగా తయారు చేసేందుకు చదివిస్తారు. తండ్రి నిర్వికారులుగా చేస్తారు. మాయ మళ్ళీ వికారులుగా చేస్తుంది. రామ వంశీయులు, రావణవంశీయులకు యుద్ధము జరుగుతుంది. మీరు రాముని పిల్లలు. వారు రావణుని పిల్లలు. ఎంతోమంది మంచి-మంచి పిల్లలు మాయ చేతిలో ఓడిపోతారు. మాయ చాలా శక్తివంతమైనది. అయినా నమ్మకముంచుకుంటారు. అధమాతి అధముల(పూర్తి పతితులు) ఉద్ధారము కూడా చేయవలసి ఉంటుంది కదా! తండ్రి అయితే పూర్తి విశ్వాన్ని ఉద్ధరించవలసి ఉంటుంది. చాలామంది పడిపోతారు. ఒక్కసారిగా నష్ట ఖాతాలో అధమాతి అధములుగా అవుతారు. అలాంటివారిని కూడా తండ్రి ఉద్ధరిస్తారు. రావణ రాజ్యంలో అందరూ అధములుగానే ఉన్నారు. కాని తండ్రి రక్షిస్తారు. అయినా పడిపోతూ ఉంటే చాలా అధములుగా అవుతారు. వారు మళ్ళీ అంత శ్రేష్ఠంగా అవ్వలేరు. ఆ అధమత్వము లోలోపల తింటూ ఉంటుంది. అంతిమ సమయంలో ఎవరు..... అని మీరు చెప్తారు కదా. మీరు చెప్పినట్లు అలా వారి బుద్ధిలో ఆ అధమత్వమే వస్తూ ఉంటుంది. కనుక తండ్రి కూర్చుని పిల్లలకు అర్థం చేయిస్తున్నారు - కల్ప-కల్పము మీరే దేవతలుగా అవుతారు. జంతువులేమైనా అవుతాయా? మనుష్యులే అవుతారు, వారే అర్థము చేసుకుంటారు. ఈ లక్ష్మీనారాయణులకు కూడా ముక్కు, చెవులు మొదలైనవి ఉన్నాయి. వారు కూడా మనుష్యులే కదా! కానీ దైవీగుణాలు కలిగిన వారు కనుక వారిని దేవతలని అంటారు.

మీరు ఇలాంటి సుందరమైన దేవతలుగా ఎలా అవుతారో మళ్లీ ఎలా పడిపోతారో, ఈ చక్రము గురించి మీకు తెలిసిపోయింది. ఎవరు విచార సాగర మథనము చేస్తూ ఉంటారో వారికి ధారణ కూడా బాగా జరుగుతుంది. విచార సాగర మథనమే చేయకుంటే తెలివిహీనులుగా అవుతారు. మురళీ నడిపించే వారికి ఈ టాపిక్ గురించి ఇలా ఇలా తెలియజేయాలని సహజంగా విచార సాగర మథనము నడుస్తూ ఉంటుంది. ఫలానా వారు వస్తారని వారికి కూడా ఉల్లాసంతో అర్థము చేయిస్తారు. కొద్దిగానైనా అర్థము చేసుకోవచ్చు. అదృష్టము పై ఆధారపడి ఉంది. కొందరికి తక్షణమేనిశ్చయము కలుగుతుంది. కొందరికి కలగదు. ఇప్పుడు కాకున్నా ముందు ముందు తప్పకుండా అర్థము చేసుకుంటారని నమ్మకముంచుకోవాలి. విశ్వాసముంచాలి కదా. విశ్వాసముంచడం అనగా సర్వీసు పై ఆసక్తి ఉందని అర్థము, అలసిపోరాదు. ఎవరైనా చదివి మళ్లీ అధములుగా అయ్యి వచ్చినట్లయితే వారిని విజిటింగ్ రూమ్(ఎఅంఈఅస్త్ర = శీశీఎ)లో కూర్చోబెడ్తారా లేక వెళ్లిపొమ్మని చెప్తారా? ఇన్ని రోజులు ఎందుకు రాలేదు? అని వారిని తప్పకుండా అడుగుతారు. మాయ చేతిలో ఓడిపోయామని చెప్తారు. అలా చాలా మంది చెప్తారు. జ్ఞానం చాలా బాగుంది కాని మాయ ఓడించిందని భావిస్తారు. స్మృతి అయితే ఉంటుంది కదా. భక్తిలో గెలుపు-ఓటముల మాటే ఉండదు. ఇది ధారణ చేయాల్సిన జ్ఞానము. ఇప్పుడు మీరు తండ్రి ద్వారా సత్యమైన గీతను వింటున్నారు. దీని ద్వారా మీరు దేవతలుగా అవుతారు. బ్రాహ్మణులుగా అవ్వకుండా దేవతలుగా అవ్వలేరు. క్రైస్తవులు, పార్శీలు, ముసల్మానులలో బ్రాహ్మణులుండరు. ఈ విషయాలన్నీ ఇప్పుడు మీరు అర్థము చేసుకున్నారు.

అల్ఫ్‌ను(తండ్రిని) స్మృతి చేయాలని మీకు తెలుసు. అల్ఫ్‌ను స్మృతి చేయడం వల్లనే చక్రవర్తి పదవి లభిస్తుంది. మీరు ఎప్పుడు ఎవరిని కలిసినా, వారికి అల్ఫ్ (భగవంతుడు) ను స్మృతి చేయమని చెప్పండి. అల్ఫ్‌నే ఉన్నతమైనవారని అంటారు. వేలుతో భగవంతుని వైపు సంకేతాన్ని చూపిస్తారు కదా. భగవంతుడు ఒక్కరే అని కూడా చెప్తారు.భగవంతుడు ఒక్కరే. మిగిలినవారంతా వారి సంతానము. తండ్రి సదా అల్ఫ్‌గానే ఉంటారు. రాజ్య పాలన చేయరు. జ్ఞానాన్ని కూడా ఇస్తారు. తన పిల్లలుగా కూడా చేసుకుంటారు. కనుక పిల్లలు ఎంత సంతోషంగా ఉండాలి! బాబా మనకు ఎంత సేవ చేస్తున్నారు! మనలను విశ్వాధి . పతులుగా చేస్తారు. కాని స్వయం ఆ కొత్త పవిత్ర ప్రపంచములోకి రారు. పావన ప్రపంచములో వారిని ఎవ్వరూ పిలువరు. పతితులే పిలుస్తారు. పావన ప్రపంచంలోకి వచ్చి ఏం చేస్తారు. వారి పేరే పతిత పావనుడు. కనుక పాత ప్రపంచాన్ని కొత్తగా తయారు చేయడమే వారి డ్యూటీ(ణబ్ఎ/కర్తవ్యము). తండ్రి పేరు శివుడు, పిల్లలను సాలిగ్రామాలని అంటారు. వారిని పూజిస్తారు. శివబాబాను అందరూ స్మృతి చేస్తారు. బ్రహ్మను కూడా

‘బాబా’ అని అంటారు. ‘ప్రజాపిత బ్రహ్మ’ అని చాలామంది అంటారు. కాని వారికి వారి గురించి యదార్థంగా తెలియదు. బ్రహ్మ ఎవరి సంతానము? పరమపిత పరమాత్మ శివుడు వీరిని దత్తు తీసుకున్నారని మీరు చెప్తారు. ఇతను శరీరధారి కదా. సర్వ ఆత్మలు ఈశ్వరుని సంతానము. ఆత్మలందరికి తమ తమ శరీరాలున్నాయి. తమ తమ పాత్ర లభించింది. ఆ పాత్రను అభినయించే తీరాలి. ఇది పరంపరంగా నడుస్తూ ఉంది. అనాది అనగా దానికి ఆదిమధ్యాంతాలు ఉండవు అని మనుష్యులు వింటారు. సమాప్తమైతే మళ్లీ ఎలా తయారౌతుంది? అని తికమక పడ్తారు. ఇది అనాది అని తండ్రి అర్థము చేయిస్తారు. ఎప్పుడు తయారయింది?" అని ప్రశ్నించనవసరము లేదు. ప్రళయము జరగనే జరగదు. ఇది కూడా కల్పన చేశారు. కొద్దిమంది మనుష్యులే ఉంటారు. అందువలన ‘ప్రళయము జరిగింది’ అని అంటారు. బాబాలో ఏ జ్ఞానముందో అది ఇప్పుడే ఇమర్జ్ అవుతుంది. ‘పూర్తి సాగరాన్ని సిరాగా చేసుకున్నా.... పూర్తి కాదు’ అని దీనినే అంటారు. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. మీ హర్షిత ముఖము ద్వారా తండ్రి పేరును ప్రసిద్ధము చేయాలి. జ్ఞాన రత్నాలనే వినాలి, వినిపించాలి. కంఠములో జ్ఞాన రత్నాల మాల ధరించి ఉండాలి. ఆసురీ అవగుణాలను తొలగించుకోవాలి.
2. సర్వీసులో ఎప్పుడూ అలసిపోరాదు. విశ్వాసముంచుకొని ఆసక్తితో సర్వీస్ చేయాలి. విచార సాగర మథనము చేసి ఉల్లాసంగా ఉండాలి.

వరదానము :- " స్నేహానికి బదులు సమానతను అనుభవం చేసే సర్వశక్తి సంపన్న భవ "

ఏ పిల్లలైతే తండ్రి స్నేహంలో కూడా ఇమిడి ఉంటారో వారికి వారి స్నేహానికి బదులు తండ్రి సమానంగా అయ్యే వరదానం ప్రాప్తి అవుతుంది. ఎవరైతే సదా స్నేహయుక్తంగా, యోగయుక్తంగా ఉంటారో వారు స్వతహాగా సర్వశక్తులతో సంపన్నమవుతారు. సర్వశక్తులు సదా జతలో ఉంటే వారికి విజయం జరిగే ఉంది. ఎవరికైతే సర్వశక్తి వంతుడైన తండ్రి ‘మా జతలో ఉన్నారనే స్మృతి’ ఉంటుందో వారు ఎప్పుడూ ఏ విషయంలోనూ విచలితమవ్వజాలరు.

స్లోగన్ :- " పురుషార్థి జీవితంలో ఎవరైతే సదా సంతుష్టంగా, ఖుషీగా ఉంటారో వారే గొప్ప అదృష్టవంతులు. "

-: ఓంశాంతి :-

## జనవరి నెలలో విశేష తపస్య కోసం పాయింట్లు

### బ్రహ్మ బాబా యొక్క 18 అడుగులు

**13. శక్తిశాలి మనసు ద్వారా శ్రేష్ఠ వైబ్రేషన్స్ ను వ్యాపింప చేసే సేవ :**

ఎలాగైతే బ్రహ్మ బాబా రాత్రి మేలుకొని ఉండి కూడా వైబ్రేషన్స్ ను వ్యాపింప చేసే సేవ చేసారు, ఈ విషయంలో ఎవరైతే సాధన చేస్తారో వారే అర్జునుడు. ఏ సేవ చేస్తున్నా, రోటీలు చేస్తున్నా, కాపలా కాస్తున్నా, శక్తిశాలి స్మృతి స్వరూపం లో ఉన్నారు. మనసా సేవ ద్వారా విశ్వానికి సేవ చేయండి. విశ్వ సేవాధారి ఒకటి కాదు, డబల్ పనులు చేస్తారు. స్థూలంగా చేతి ద్వారా పని , మరియు మనసు ద్వారా శక్తులను దానం చేస్తూ ఉండండి. గుణ మూర్తులుగా అయ్యి సేవ చేస్తే డబల్ జమ అవుతుంది.